ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

చాదర్‌ఘాట్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): రేవంత్ ప్రభుత్వం ఇందిరమ్మ మహిళ శక్తి పథకంలో భాగంగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మలక్‌పేట లోని ముస్లిం మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేసినట్లు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. సోమవారం చాదర్‌ఘాట్‌లోని ఇంపీరియల్ గార్డెన్‌లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మలక్‌పేటలోని 400ల మంది మహిళలకు ఆయన ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చావునీ డివిజన్ కార్పొరేటర్ షాహిద్ మూస్, ఎంఐఎం నాయకులు షేక్ మోహియుద్దీన్ అబ్రార్, సైఫుద్దీన్ షఫీ, సయ్యద్ అలీం, మహిళ అధ్యక్షురాలు నజీమా తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్రనగర్‌లో సమస్యలు పరిష్కరించండి


ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణను కలిసిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ డివిజన్ రాఘవేంద్రనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలపై సోమవారం ప్రజావాణిలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి మాట్లాడారు. కాలనీలో ఖాళీగా ఉన్న స్థలంలో మాత్రమే వారంతపు సంత నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీలోని శానిటేషన్, విద్యుత్ దీపాల సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కైలాష్‌నాథ్, సంక్షేమ సంఘం సభ్యులు రవీంద్రారెడ్డి, లింగారెడ్డి, సూర్యనారాయణ, నరహరి, హరినాథ్‌బాబు, మాల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి : అరుణ

సైదాబాద్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో నూతన రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవిందర్ రెడ్డి తెలిపారు. సోమవారం లోకాయుక్తా కాలనీలో రూ.10లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. వర్షాల కారణంగా పాడైన రోడ్లను యుద్ధప్రాతిపదికన వేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ వెంకన్న, కాలనీవాసులు మహిపాల్‌రెడ్డి, సుభాషిణి, హైమవతి, దేశ్‌పాండే తదితరులు పాల్గొన్నారు.

'కొత్తపేట జడ్పీహెచ్‌ఎస్ అభివృద్ధికి సహకరిస్తాం'

కొత్తపేట, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): కొత్తపేట జడ్పీహెచ్‌ఎస్ అభివృద్ధికి సహకరిస్తామని కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. జడ్పీహెచ్‌ఎస్ నూతన హెచ్‌ఎం నర్సింహ సోమవారం కార్పొరేటర్ పవన్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, పాఠశాలలో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో మరిన్ని సదుపాయాలను కల్పించడానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

'అక్రమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను రద్దు చేయాలి'

వనస్థలిపురం, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ శ్రీపురం కాలనీలో వినియోగంలో ఉన్న పార్కు స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను వెంటనే రద్దు చేయాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు వినియోగంలో ఉన్న పార్కు స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం సహించరానిదని అన్నారు. ఆ స్థలాన్ని ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే అక్రమ రిజిస్ట్రేషన్లను అరికట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీపురం కాలనీ ఫేస్-1 అధ్యక్షులు ముత్యంరావు, ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్‌లో 'అందెల' హౌస్ అరెస్ట్


శ్రీరాములుయాదవ్‌ను హౌస్ అరెస్టు చేసిన ఇన్‌స్పెక్టర్లు సుధాకర్, మహేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని సుల్తాన్‌పూర్‌లో ఒక వర్గానికి చెందిన వ్యక్తులు గ్రామంలోని బొడ్రాయి పైకి కారు ఎక్కించి అపవిత్రం చేసి, హిందువుల మనోభావాలు దెబ్బతీసినందుకు నిరసనగా సోమవారం గ్రామంలో ధర్నాకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అక్కడ ధర్నాకు అనుమతి లేదని, ధర్నాతో మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే ప్రమాదం ఉన్నదని పేర్కొంటూ బాలాపూర్, ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్లు సుధాకర్, మహేందర్‌రెడ్డి తదితరులు తమ సిబ్బందితో నాదర్‌గుల్‌లోని అందెల నివాసానికి చేరుకుని ఆయన బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ వచ్చే శుక్రవారంలోగా దీనిపై తగిన చర్యలు తీసుకోకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం


పనులను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్‌రెడ్డి

ఎల్బీనగర్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): నిస్వార్థపు రాజకీయాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నానని జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్, లింగోజీగూడ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. వర్షాల కారణంగా డివిజన్ పరిధిలోని గ్రీన్‌పార్క్‌కాలనీలోని 30ఫీట్ల రోడ్డులో నిలిచిపోయిన మురుగునీటిని 40ఫీట్ల రోడ్డు వైపు మళ్లింపు పనులను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఈఈ కార్తీక్, రవిచంద్, విజయ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాకేష్ పాల్గొన్నారు.

శాంతన్‌కుమార్‌రెడ్డికి చిలుక బ్రదర్స్ అభినందనలు


శాంతన్‌కుమార్‌రెడ్డిని సన్మానించిన చిలుక నర్సింహారెడ్డి, చిలుక ఉపేందర్‌రెడ్డి తదితరులు

ఎల్బీనగర్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీగా ఎంపికైన బుసిరెడ్డి శాంతన్‌కుమార్‌రెడ్డిని చిలుక బ్రదర్స్ అభినందించారు. ఆర్కేపురం డివిజన్ వాసవీకాలనీకి చెందిన రాచకొండ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న బుసిరెడ్డి రవీందర్‌రెడ్డి కుమారుడు శాంతన్‌కుమార్ గ్రూప్-1 ఫలితాల్లో 30 ర్యాంక్ సాధించారు. కాగా, సోమవారం అష్టలక్ష్మి ఆలయం వద్ద మార్కెట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలుక నర్సింహారెడ్డి, సంఘ సేవకుడు చిలుక ఉపేందర్‌రెడ్డిలు శాలువా, పుష్పగుచ్ఛంతో శాంతన్‌కుమార్‌రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్, సైదులు, లింగస్వామిగౌడ్, రమేష్, ప్రభాకర్, కృష్ణమోహన్, రామకృష్ణగౌడ్, రాజశ్రీరామారావు, వెంకటేశ్వర్లు, రఘు, ఎల్లన్న, వెంకటరమణారెడ్డి, రఘువీర్, వెంకట్‌రెడ్డి, బాలరాజు, రాములు, శివలింగం, సత్యనారాయణ, శ్రీనివాస్, నాగేందర్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

సదాశివారెడ్డికి..



అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని కుంట్లూర్ గ్రామానికి చెందిన భీమిడి సదాశివారెడ్డి గ్రూప్-2లో ఉత్తీర్ణుడై జీఎస్‌టీ అసిస్టెంట్ కమర్షియల్ ఆఫీసర్‌గా నియమితుడయ్యాడు. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు ఈదమ్మల బలరాం, జోర్క రాముముదిరాజ్ సోమవారం ఆయనను కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. - అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి)

వరదనీటి సమస్య పరిష్కరిస్తాం: సుధీర్‌రెడ్డి


ఎస్ఎన్‌డీపీ నాలా నుంచి ఓవర్‌ఫ్లో అవుతున్న మురుగునీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, అధికారులు

ఎల్బీనగర్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ నియోజకవర్గంలో వరదనీటి సమస్యతో సతమతమవుతున్న కాలనీలు, ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఇటీవల కురిసిన వర్షం కారణంగా వరదనీటి సమస్య నెలకొన్న లింగోజీగూడ డివిజన్ పరిధిలోని గ్రీన్‌పార్క్‌కాలనీ పరిసరాలలో జీహెచ్‌ఎంసీ, ఎస్ఎన్‌డీపీ, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే సోమవారం పర్యటించారు. గ్రీన్‌పార్క్‌కాలనీ, సింగరేణి కాలనీల నడుమ గల ఎస్ఎన్‌డీపీ నాలాను పరిశీలించిన సుధీర్‌రెడ్డి సమస్యల పరిష్కారానికి రెండు, మూడురోజుల్లో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ, ఎస్ఎన్‌డీపీ, జలమండలి అధికారులు అశోక్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, శ్రీనివాస్, బలరాం రాజు, మాధవీలత, కార్తీక్, విజయ్, లింగోజీగూడ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, నాయకులు తిలక్‌రావు, రాకేష్, ఆశిష్, అనిల్, ప్రకాశ్, ఇంద్రాజీ, ప్రసాద్, శ్రీకాంత్, యశ్వంత్, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు జగన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, సురేష్, శేఖర్, నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, రామయ్య పాల్గొన్నారు.

ఉన్నత చదువు కోసం అమెరికా వెళ్లి..
కాల్పులో మృతిచెందడం బాధాకరం


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న వీహెచ్

వనస్థలిపురం, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): అమెరికాలోని డల్లాస్‌లో గుర్తు తెలియని దుండగుల కాల్పుల్లో మృతి చెందిన బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ టీచర్స్ కాలనీలోని చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో భవిష్యత్తు ఉన్న చంద్రశేఖర్ ఉన్నత చదువు కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అన్నారు. ఈ విషయంపై మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ తో ఫోన్‌లో మాట్లాడానని, బాధిత కుటుంబ సభ్యులకు కొంత ఆర్థిక సహాయం అందించాలని సూచించానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. మృతదేహాన్ని స్వదేశానికి త్వరగా తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కోట్ల శివ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చెట్టును నరికేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి


అనుమతులు లేకుండా భారీ చెట్టును నరికేస్తున్న కాలనీవాసులు

వనస్థలిపురం, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ చైతన్యనగర్‌లో గత ముప్పై సంవత్సరాలుగా ఏపుగా పెరిగిన భారీ రావి చెట్టును అనుమతులు లేకుండా నరికివేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ సెంటర్ ఫర్ సోషియే కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కార్యదర్శి సన్నీ హెరాక్లియస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అటవీశాఖ, జీహెచ్‌ఎంసీ అర్బన్ బయో డైవర్సిటీ మేనేజర్ (యూబీడీ), వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సన్నీ హెరాక్లియస్ తెలిపారు.

అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధిలో..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలోని అన్నవరం సత్యనారాయణ స్వామిని టీపీసీసీ ప్రధానకార్యదర్శి, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, ఆయన కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పబ్బ శేఖర్, కట్ట రవి, నరేష్, అశోక్ ఉన్నారు. - మన్సూరాబాద్ (ఆంధ్రజ్యోతి)

ఓటు చోరీతో రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ: పారిజాతారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): ఓటు చోరీతో అధికారంలోకి వచ్చిన బీజేపీ.. తద్వారా భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తోందని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి ఆరోపించారు. రాహుల్‌గాంధీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఓటు చోరీపై చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టనున్న కార్యక్రమం విజయవంతంపై చర్చించేందుకు సోమవారం బడంగ్‌పేట్‌లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పారిజాతారెడ్డి మాట్లాడుతూ త్వరలో బడంగ్‌పేట్ వ్యాప్తంగా నిర్వహించనున్న సంతకాల సేకరణ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ప్రజలకు ఓటు చోరీపై వివరించి సంతకాలు సేకరించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిల్ కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, రాళ్లగూడెం సంతోషీశ్రీనివాస్‌రెడ్డి, బాలూనాయక్, ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షుడు సుభాన్‌యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని కిరాణా వ్యాపారి మృతి

కొత్తపేట, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): ఎల్బీనగర్ రింగ్‌రోడ్డులో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని చైతన్యపురి కిరాణా వ్యాపారి మృతిచెందాడు. ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చైతన్యపురిలో ఉండే కిరాణా వ్యాపారి చకిలన్ గోపాల్(62) కుమార్తెను ప్రసవం నిమిత్తం ఎల్బీనగర్ అంకుర ఆస్పత్రిలో చేర్పించారు. ఆదివారం రాత్రి ఆయన సమీపంలోని హోటల్‌లో టిఫిన్ చేసేందుకు ఆస్పత్రి ఎదురుగా ఉన్న రోడ్డు దాటుతుండగా దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వేగంగా వచ్చిన గుర్తు తెలియని స్కూటీ ఆయనను ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో కిందపడిపోయిన ఆయన తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి అల్లుడు తమ్మిశెట్టి చరణ్‌సాయి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్

చంపాపేట, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): అప్పుగా తీసుకున్న డబ్బులను తిరిగి అడిగిన వ్యక్తిపై చాకుతో హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని కంచన్‌బాగ్ పోలీసులు సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్‌స్పెక్టర్ కమల్‌కుమార్ హత్యాయత్నం కేసు వివరాలను వెల్లడించారు. హాఫీజ్‌బాబానగర్‌కు చెందిన షేక్ సైఫ్(25) తన స్నేహితుడైన హాఫీజ్‌బాబానగర్‌కు చెందిన తాహెర్ బిన్ అబ్దుల్లా బర్రావాజ్(20)కు కొన్ని నెలల కిందట వస్త్రాల వ్యాపారం చేసుకునేందుకు అప్పుగా రూ.33 వేలను ఇచ్చాడు. ఆ డబ్బులను తిరిగి ఇవ్వాలని తాహెర్ బిన్ అబ్దుల్లా బర్రావాజ్‌పై షేక్ సైఫ్ ఒత్తిడి తీసుకువచ్చాడు. ఈ నేపథ్యంలోనే ఈనెల 4న సాయంత్రం హాఫీజ్‌బాబానగర్‌లోని ఒవైసీ పాఠశాల సమీపంలో షేక్ సైఫ్‌ను తాహెర్ బిన్ బర్రావాజ్ కలిసి చాకుతో అతడి మెడ, భుజం భాగంలో పొడిచి బైక్‌పై పారిపోయాడు. స్థానికులు షేక్ సైఫ్‌ను చికిత్స నిమిత్తం ఒవైసీ ఆస్పత్రికి తరలించారు. బాధితుని తండ్రి షేక్ ఖాదర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి సోమవారం ఉదయం కంచన్‌బాగ్‌లో తాహెర్ బిన్ అబ్దుల్లా బర్రావాజ్‌ను అదుపులోకి తీసుకొని అతని నుంచి కత్తి, యాక్టివా బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ కమల్‌కుమార్ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎక్సైజ్ కానిస్టేబుల్ మృతి

హయత్‌నగర్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఎక్సైజ్ కానిస్టేబుల్ మృతిచెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొంద్రు రవికుమార్(34) ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్. రవికుమార్ బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇంటి నిర్మాణం పనులు చేస్తున్నాడు. ఇందులో భాగంగా శనివారం మధ్యాహ్నం ఇంటి పైనా విద్యుత్ మరమ్మతు పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా అవుతున్న తీగలు అతడికి తాకడంతో విద్యుదాఘాతానికి గురైయ్యాడు. వెంటనే స్థానికులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆపి అతడిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అతడు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు కుంటుంబసభ్యులు ఆదివారం రాత్రి హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రాచకొండ సీపీ సుధీర్‌బాబు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలించారు. - హైదరాబాద్ సిటీ, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి)

రేనాటి వీరుడు వడ్డె ఓబన్న: వెంకటకృష్ణ


వడ్డె ఓబన్న చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న వడ్డెర వృత్తిదారుల సంఘం నాయకులు

హయత్‌నగర్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర్యం కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటీష్ వారితో పోరాడిన రేనాటి వీరుడు వడ్డె ఓబన్న అని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కుంచం వెంకటకృష్ణ అన్నారు. వడ్డె ఓబన్న 179వ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం తుర్కయంజాల్‌లో ఓబన్న చిత్రపటానికి పులువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డె ఓబన్న తన తుది శ్వాస వరకు బ్రిటీష్ వారితో పోరాడి 39 సంవత్సరాలకే అమరుడయ్యాడని తెలిపారు. ఓబన్న పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. వడ్డెర వృత్తిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పల్లపు విగ్నేష్, జిల్లా కన్వీనర్ నర్ర పాండు, జిల్లా నాయకులు గండికోట సత్యం, కృష్ణ, తన్నీరు సోమన్, వరికుప్పల రాంబాబు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు

ఓల్డ్‌మలక్‌పేట, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): ఓల్డ్ మలక్‌పేట మున్సిపల్ కాలనీలో ఉన్న పోచమ్మ ఆలయం నూతన కమిటీ సోమవారం దేవాలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేసింది. ఛైర్మన్‌గా బాబు శ్రీనివాస్, ధర్మకర్తలుగా చౌకి రవికుమార్ పటేల్, శ్రీనివాస్ గుప్తా, శివకుమార్ గౌడ్, ఎం సునీతలతో దేవాదాయ శాఖ అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు కిరణ్ కుమార్, రాము, స్థానిక నాయకులు బుగుడాల సుధాకర్, కోటేశ్వర్‌రావు, చీపిరి రాజారావు, రాజ్ కుమార్, కమల్‌కిషోర్, రాజు, విష్ణుదేవ్, తదితరులు పాల్గొన్నారు.


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కమర్తపు మురళి, గణేష్‌నేత తదితరులు

12న పద్మశాలీ దసరా మేళా

ఎల్బీనగర్, అక్టోబరు 6(ఆంధ్రజ్యోతి): ఎల్‌బీనగర్ సర్కిల్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12న '23వ పద్మశాలీ దసరా మేళా'ను ఆటోనగర్ లోని హరిణ వనస్థలిలో నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు పున్న గణేష్‌నేత తెలిపారు. సరూర్‌నగర్‌లోని హుడాకాంప్లెక్స్ కాలనీలో గల సంఘం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మేళాకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి మాట్లాడుతూ ఈ మేళాలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు రూపాసదాశివ్, దసరామేళా ఛైర్మన్ రవితేజ, అఖిల భారత పద్మశాలీ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు భాస్కర్, సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.